నేటి దినపత్రిక
17వ సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,12 మే 2024

అవినీతి రహిత పాలనే పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం

టి.నరసాపురం,మేజర్ న్యూస్: అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా జనసేన పార్టి స్థాపకులు పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం అని సౌత్ ఇండియా కాపు జెఏసి కన్వీనర్ దాసరి రాము అన్నారు. శనివారం టి.నరసాపురంలో జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గం ఫోగ్రామింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ నవీన్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా విలేకరులతో అయన మాట్లాడుతూ విద్వంసం,అణిచివేతే లక్ష్యంగా అధికార పార్టీ పనిచేస్తుందని అందుకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రతి పక్ష పార్టీ అభ్యర్థులు ఎంత బయపడ్డారో ఉదాహరణ అని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే స్వపరిపాలన కాకుండా సుపరిపాలన అందించడానికి ఓట్లు ఛీలకుండా ఉండటానికే టిడిపితో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పొలవారం ప్రాజెక్ట్ తో పాటు రాష్ట్రం అభివృద్ధికి కేంద్రం సాయం ఎంతో అవసరం కాబట్టే బిజెపితో పొత్తు అని తెలిపారు. పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఆలోచించి తమ అభివృద్ధికి కృషి చేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో టి.నరసాపురం మాజీ సర్పంచ్ జొనుబోయిన సోంభాబు,పేరం రాంబాబు,అద్దంకి జగ్గారావు,గంధం ముత్తయ్య లతో పాటు కూటమి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారం - పరిసమాప్తం

-13న పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఏలూరు,సూర్యబ్యూరో : ఈనెల 13వ తేదీ సోమవారం జరుగుతున్న సాధారణ శాసనసభ, లోక్‌సభఎ న్నికలనేపథ్యంలో శనివారం సాయం త్రం6గం టలకుఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధికారవైఎస ఆర్సిపి,ఎన్డీఏ కూటమి టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులు, కాంగ్రెస్, సిపిఐ కూటమి అభ్యర్థులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం, రోడ్ షోలు, బహిరంగ సభలు, బైక్ ర్యాలీలతో ప్రచారాలు ముమ్మరంగా నిర్వహించారు. నామినేషన్ల దాఖలు దగ్గర నుండి ప్రచారం గడువు ముగిసే వరకు అన్ని పార్టీల నాయకులు బిజీబిజీగా గడిపారు. జిల్లాలో సీఎం జగన్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు షర్మిల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఎం పోలిక్ బ్యూరో సభ్యులు జే.రాఘవులు తదితర ముఖ్య నాయకులు సభలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహించారు. మొత్తం మీద ప్రచార ఘట్టం ముగిసింది. 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలవడ నున్నాయి.

చంద్రబాబు ప్రలోభాలకు గురి కావొద్దు

- కొల్లేరులో రీ సర్వే - అందరికీ న్యాయం
- మీ బిడ్డ జగన్‌ను మళ్లీ ఆశీర్వాదించాలి : సీఎం జగన్

కైకలూరు,మేజర్‌న్యూస్: చంద్రబాబు ప్రలోభాలకు గురి కావొద్దని, మళ్లీ మోసపోవద్దని ఓటర్లకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పథకాలు కొనసాగాలన్నా ,ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ ఆశీర్వాదించాలని కోరారు. కైకలూరులో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార భేరిలో ఆయన మాట్లాడుతూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. ఎండ తీక్షణంగా ఉంది. అయినా అందరి ముఖంలో చిక్కటి చిరునవ్వు కనిపిస్తోంది. మీ అందరి ప్రేమానురాగాలు, మీ అందరి ఆప్యాయతల నడుమ ఇక్కడకు వచ్చిన నా ప్రతీ అక్కకూ, నా చెల్లెమ్మకి, నా ప్రతీ అవ్వకు,నా ప్రతి తాతకు,నా ప్రతీ సోదరుడికి,నా ప్రతీ స్నేహితునికీ మీఅందరికిమీబిడ్డ జగన్ రెండు చేతులు జోడించి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని సిఎం జగన్ అన్నారు. మరో 36 గంటల్లో జరగనుంది కురుక్షేత్ర మహాసంగ్రామం. జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను,ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు.ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును,పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. వైఎస్సార్‌సీపీ తరఫున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ గెలిపించాలని సీఎం జగన్ ప్రజలను కోరారు.ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటం.ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం.సాధ్యం కాని ఆయన మేనిఫెస్టోలకు అర్థం. పొరపాటున చంద్రబాబు ను నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తల పెట్టడమే. దేవుడి దయతో మీ అందరి చల్లని దీవెనలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకు వచ్చాడు. గతంలో ఎప్పుడూ జరగని విప్లవాలను మీ బిడ్డ తీసుకురాగలిగాడు. ఆలోచన చేయండి. అక్కచెల్లెమ్మల కోసం మీ బిడ్డ జగన్ వివిధ పథకాల కోసం 130 సార్లు బటన్ నొక్కాడు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు బటన్ నొక్కడం నేరుగా నా అక్కచెల్లమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ అవుతున్నాయి. నేరుగా వారి చేతికే డబ్బులు వెళ్లిపోతాయి. ఐదేళ్లు ఎక్కడా లంచాలు లేవు,వివక్ష లేదు అన్నారు. కొల్లేరులో రీ సర్వే జరుగుతోందని,అందరికి న్యాయం చేస్తామని సిఎం జగన్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కొల్లేరు నాయకుడు జయమంగళ వెంకటరమణకు ఎంఎల్‌సి ఇచ్చామని తెలిపారు. ఫ్యాను.అన్నా మన గుర్తు ఫ్యాన్, తమ్ముడూ.. మన గుర్తు ఫ్యాన్, అక్కా మన గుర్తు ఫ్యాన్, పెద్దమ్మ మన గుర్తు ఫ్యాన్, అన్నా తమ్ముడు మన గుర్తు ఫ్యాన్ చెల్లి మన గుర్తు ఫ్యాన్. మంచి చేసిన ఈ ఫ్యాను ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింకులోనే ఉండాలి.బీజేపీ పద్మం ఎక్కడ ఉండాలి సింక్‌లోనే ఉండాలి.కాదు చెరువులో ఉండాలని సిఎం జగన్ అన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో హింసకు తావులేని, రీపోలింగ్‌నకు అవకాశం ఇవ్వని ఎన్నికల కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.రాజ్యాంగంపై విశ్వాసంతో, దేశ సంప్రదా యాలను గౌరవించి ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావొద్దని కోరారు. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతులు కావాలని, వివాదాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాలు నిషేధమన్నారు. 14,72,923 మంది ఓటర్లు – జిల్లాలో 7 నియోజకవర్గాల పరిధిలో 1,463 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 14,72,923 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 7,21,532 మంది కాగా,స్త్రీలు 7,1,313 మంది, ఇతరులు 78 మంది ఉన్నారని, వీరిలో సర్వీస్ ఓటర్లు (సైనికోద్యోగులు) 888 మంది, 85 ఏళ్లకు పైబడిన వారు 7,803, యువ ఓటర్స్ 38,188 మంది ఉన్నట్లు చెప్పారు.

– సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు282 – జిల్లాలో 1,463 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటిలో 282 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటిఅవాంతరాలు,అవాంఛనీయ సంఘటన లు జరగకుండా 140 మంది సెక్టార్ అధికారులను, 140 మంది సెక్టార్ పోలీస్ అధికారులను, 282 మంది మైక్రో అబ్జర్వర్లు నిరంతరాయంగా పోలింగ్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించడానికి నియమించడం జరిగిందన్నారు.

– 1,463 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ – జిల్లాలో నూరు శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు ఏర్పాటు చేసామన్నారు. పోలింగ్ సరళిని లైవ్ ద్వారా జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తామన్నారు.

–రిసెప్షన్ కేంద్రాలుగా ఎస్ఆర్ కే,విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ – ఎన్నికలలో రిసెప్షన్ కేంద్రం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చే నెల నాలుగో తేదీన కూడా ఆయా రిసెప్షన్ కేంద్రాల్లో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కోసం భీమవరం, ఉండి నియోజకవర్గాలకు ఎస్ ఆర్ కె ఆర్ కాలేజీలోనూ, మిగతావి ఆయా నియోజకవర్గ ముఖ్య కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

- జిల్లా ఎన్నికల అధికారి,
జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి గుర్తుగా చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డుల్లో ఆధార్ కార్డు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ జాబ్ కార్డ్, బ్యాంకు లేదా పోస్టాఫీసులు పోటోతో సహా జారీచేసిన పాస్ బుక్కు, కేంద్ర కార్మిక శాఖ ద్వారా జారీచేయబడిన ఆరోగ్యభీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,ఆర్టిఐ ఎన్ పిఆర్ కింద జారీచేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ సెక్టార్ అండ్ టేకింగ్ సంస్థలు,పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు వారి ఉద్యోగాలకు జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు, కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ జారీ చేసిన యూనిక్ దివ్యాంగ కార్డుల్లో ఏదో ఒకటి గుర్తింపు చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ సామాగ్రి పంపిణీకి అంతా సిద్ధం

-దెందులూరు ఆర్వో బి.లావణ్య వేణి

దెందులూరు,మేజర్ న్యూస్: దెందులూరు నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పోలింగ్ సామాగ్రి పంపిణీకి అంతా సిద్ధం సిద్ధంచేశామనిజిల్లాజాయింట్ కలెక్టర్,దెందులూరు రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి చెప్పారు. దెందులూరు నియోజకవర్గంనకు సంబంధించి పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని వట్లూరులోని సర్ సి.ఆర్.ఆర్. మహిళా కళాశాలలో ఏర్పాటు చేయడమైనదని,సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలనుండి ప్రారంభమవుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని వసతులు ఏర్పాటుచేయటమైనదని, ఎన్నికల సిబ్బంది ముందుగా సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో హాజరు నమోదు చేసుకుని,వారికి కేటాయించబడిన కౌంటర్ వద్దగలసెక్టార్ ఆఫీసర్‌కు రిపోర్ట్ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది 13వ తేదీ ఉదయం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ చేయాలనీ, అనంతరం ఉదయం 7 గంటల నుండి ఓట్ల పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారన్నారు. ప్రతీ రెండు గంటలకు పోలైన ఓట్ల వివరాలను పోల్ డే మేనేజ్మెంట్‌యాప్ నందు చేయవల సిందిగా తెలియజేయడం జరిగిందన్నా రు. 13వ తేదీ సాయంత్రం పోలింగ్ అనంతరం ఈవీఎంలను సర్.సి.ఆర్. ఆర్.ఇంజనీరింగ్‌కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల నందు భద్రపరచడం జరుగుతుందని జేసీ లావణ్య వేణి తెలియజేసారు.

చిన్న వెంకన్న సన్నిధిలో కమలానంద భారతి స్వామి

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర దేవాలయాల్లో ప్రఖ్యాతిగాంచిన ప్రము ఖ పుణ్యక్షేత్రం మైన ద్వారకాతిరుమల చిన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం ఉదయం గన్నవరానికి చెందిన శ్రీ కమలానంద భారతి స్వామి భువనేశ్వరి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా స్వామివారిని, పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.

రూ.80 కోట్ల వ్యయంతో
14 కోర్టు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు

- అతిథులుగా హాజరైన
హైకోర్టు జడ్జీలు, జిల్లా జడ్జిలు

భీమవరం,మేజర్ న్యూస్ : భీమవరంలో 14 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జడ్జి గౌరవ జస్టిస్ బి.కృష్ణమోహన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి శంకుస్థాపన చేశారు. భీమవరం పాత సివిల్ కోర్టు ప్రాంగణంలో నూతనంగా రూ.80.60 కోట్ల వ్యయం తో 14కోర్టుల భవన సముదాయ నిర్మాణానికి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఏ.విశేషసాయి దంపతుల తోకలిసి శనివారంశంఖుస్థాపనకార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఏ.వి శేష సాయి, జస్టిస్ నినల జై సూర్య జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి లకు పశ్చిమగోదావరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పురుషోత్తం కుమార్ చింతలపూడి, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోగళ్ల వెంకట రమణారావు,కార్యదర్శిపాకాల రమేష్ బాబు,బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు సాధరంగాఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఏ.వి శేష సాయి,జస్టిస్ నినల జై సూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, పశ్చిమగోదావరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పురుషోత్తం కుమార్ చింతలపూడి, భీమవరం 3వఅదనపుకోరు ఇన్చార్జిజడ్జి డి.సత్యవతి, సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, భీమ వరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోగళ్ల వెంకట రమణారావు, కార్యదర్శి పాకా రమేష్ బాబు, బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు,తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి సన్మాన కార్యక్రమం భీమవరం రెండవ పట్టణం లోని ఆనంద పంక్షన్ హాల్ నందు నిర్వహించి ఘనంగా సన్మానించడం జరిగింది.

రాష్ట్ర హైకోర్టు జడ్జిలను కలిసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్: భీమవరంలో 14 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొనేం దుకు భీమవరంకు విచ్చేసి హోటల్ ఆనంద ఇన్‌లో బస చేసిన పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్,హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకులవెంకటశేష సాయి ,హైకోర్టు జడ్జి జస్టిస్ నినల జై సూర్య,హైకోర్టు జడ్జి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి లను శనివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం అనేది బాధ్యత

- ముగ్గుల పోటీల్లో విజేతలకు
నగదు బహుమతులు అందజేత

ఏలూరు,మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యానికి ఓటు అనేది పునాదిలాంటిదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో బాగంగా ఓటు ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్, పోలీస్ పరిశీలకులు టి. శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది హక్కుమాత్రమే కాదని బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలను చేపట్టామన్నారు. దీనిలో బాగంగా 2 వేల కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇందులో స్వీప్ నోడల్ అధికారి విశ్వనాథ్ శ్రీనివాస్ ను అభినందించారు. పోలీస్ అబ్జర్వర్ టి.శ్రీధర్‌మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగించుకోక పోవడం ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాధమని పేర్కొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్ మాట్లాడుతూ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటువేయడం మన హక్కుఅని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు.వీరిలో వై.వి.సత్యవతి రూ. 20 వేలు, పద్మావతి రూ.15 వేలు, నాగేశ్వరమ్మ రూ. 10 వేలు నగదు బహుమతులను పొందారు. ఈ సందర్భంగా పోటీల్లోపాల్గొన్నవారందరికికన్సోలేషన్ బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఎన్నికల పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యయ పరిశీలకుల సమావేశంలో ప్రత్యేక ఎన్నికల సాధారణ పరిశీలకులు

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో శనివారం రాత్రి రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణ కాంత్ పాఠక్,ఏస్ ఏ రామన్, పోలీసు పరిశీలకులు టి.శ్రీధర్,వ్యయ పరిశీలకులు టి. జోర్డాన్ బూటియా,పీ.కీర్తి నారాయణ్,మేఘ్రం గౌరవ్ మధుకర్, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ప్రశాంతిలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. తొలుత రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా కు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు ఏలూరు నగరానికి చెందిన వేళ్ళంకి విద్య స్వరూప్ సతీ సమేతంగా శనివారం ఉదయం స్వామి అమ్మవారిని దర్శించడం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద నిత్యానంద ట్రస్ట్ రూ.1 లక్ష 1వెయ్యి116 ఆలయ సిబ్బందికి అందజేశారు.దాతకు ఆలయ ఏఈవో మెట్టుపల్లి దుర్గారావు నిత్యాన్నదాన పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. సూపర్డెంట్ రమణ రాజు సిబ్బంది వున్నారు.

ఓటుహక్కు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం

- అలరించిన ముగ్గుల పోటీ
- ఆకట్టుకున్న దీపాలంకరణతో ఓటేద్దాం

ఏలూరు,మేజర్న్యూస్:ఏలూరుజిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలోస్వీప్అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏలూరు సెయింట్ థెరిస్తా మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రాముఖ్యతపై ముగ్గులపోటీనిర్వహించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీస్టాండ్ వద్ద ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్ తాము ఓటుహక్కు వినియోగించుకున్నాని సెల్ఫీదిగారు. అనంతరం అందరిని ఆకట్టుకున్న ఆరు అడుగల మోడల్ ఈవిఎం వద్ద ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ.రామన్, పోలీస్ పరిశీలకులు టి.శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఫొటో దిగారు. సెయింట్ థెరిస్సా కళాశాల సమావేశ మందిరంలో ఓటేద్దాం.. రండి. కదిలి రండి... పేరిట ఏర్పాటు చేసిన దీపాలంకరణ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. మధ్యలో ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు అంతా తమఓటువినియోగించుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతూ ముగ్గులతో ఏర్పాటు చేసిన అతిపెద్ద ఆహ్వానపత్రికచూపరులనుఆకర్షించింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు,ఐసిడిఎస్పిడి కె.పద్మావతి,బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి.నాగరాణి,ఉద్యానశాఖడిడిరామ్మోహన్,జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎస్ఎస్ కృపావరం, మెప్మా పిడి ఇమ్మానియేల్, డిసిపివో సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల జీవితాల్లో వెలుగులు సీఎం జగనన్నకే సాధ్యం

- ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార జాతుల వారికి ఎప్పుడు లేని విధంగా సంక్షేమ పథకాలతో పాటుగా స్వతంత్రం వచ్చిన తర్వాత కులం గుర్తింపు లేని తోలుబొమ్మలాటల కులస్తులకు, దేవర. ఎల్లమ్మల. ముత్యాలముల వాండ్ల కులస్తులకు, ఎస్టీ నక్కల కులస్తులకు, కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన చరిత్ర సీఎం జగన్‌కే దక్కుతుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శనివారం ఆయన మండలంలోని సీతారాంపురంలో సూర్య ప్రతి నిధితో మాట్లాడారు. 4 సంవత్సరాల వ్యవధి కాలంలో ఎంబీసీ పేరుతో ఏర్పాటు చేసిన సంచార జాతుల కార్పొరేషన్ పరిధిలో ఉన్న 32 కులాల వారికి అనేక సంక్షేమ పథకాల అందించామన్నారు. ఆసరా పథకం ద్వారా 43,681 మందికి 11 కోట్ల 52 లక్షలు 33 వేల 895, అమ్మఒడి పథకం ద్వారా 42,575 మందికి 17 కోట్ల 62 లక్షలు 81వేల 295, హౌసింగ్ స్కీం ద్వారా 7470 మందికి ం 71 కోట్ల 2లక్షలు 90వేల 857,జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా 16445 మందికి 35 కోట్ల 78 లక్షలు 63 వేల 573 అందించామన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మరొకసారి వైసీపీకి రాష్ట్ర ప్రజలంతా అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు.

నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంల 3వ ర్యాండమైజేషన్

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లాలో 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంల 3వ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ , పోలీసు పరిశీలకుల సమక్షంలో జరిగింది. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్.ఐ.సి.,లో నిర్వహించిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా పోలీస్ అబ్జర్వరు టి.శ్రీధర్,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్ ,ఎస్.ఏ.రామన్,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.

పోలింగ్ పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ నిబద్ధతతో నిర్వర్తించాలి

భీమవరం, మేజర్న్యూస్ :పోలింగు డే పర్యవేక్షణా విధానం, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ బాధ్యతలను ఆయా బృందాలు నిబద్ధత కలిగి నిర్వర్తించాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ స్పష్టం చేశారు.శనివారం జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి 12 తేదీన జరిగే పోలింగు సామాగ్రి పంపిణీ, 13వ తేదీన పోలింగు ప్రక్రియ పై జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు అత్యంత కీలకమైన దశకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగు సామాగ్రి పంపిణీ, పోలింగు సరళి, వెబ్ కాస్టింగ్ వివరాలు పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కార్యకలాపాలు పురోగతి, వాటి వివరాలు, పోలైన ఓట్లు ప్రగతి, సెక్టార్ వారీగా పొలింగు కేంద్రాల మ్యాపింగు, పోలింగు అధికారుల లాగిన్, డ్యాష్ బోర్డు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగిందని కలెక్టరు తెలియ చేశారు. వీటిపై ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేయటం జరుగుతుందని అన్నారు. ఇక్కడ నుంచి చేపట్టే పర్యవేక్షణ, రిపోర్టింగు తీరు కీలకం అన్నారు. సమయపాలన విషయంలో ఖచ్చితత్వం పాటించాలని, ఆదేశాలు పాటించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఏడు నియోజకవర్గాలకు ఏడు బృందాలను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయా బృందాలు నియోజక వర్గాలు వారీగా సమన్వయం చేసుకోవడం, సెక్టార్ అధికారులతో సంప్రదించి డేటా ఎంట్రీ వివరాలు పరిశీలన చెయ్యడం కీలకం అన్నారు. పిడిఎమ్ఎస్ యాప్ లను లాగిన్ అవ్వడం, ఎవరైతే లాగిన్ అవ్వలేదో వారిని మే 12 వ తేదీ లాగిన్ అయ్యేందుకు సంప్రదించాలని సూచించారు. ఆ మేరకు సంబంధిత అధికారికి ఫోన్ చేసి లాగిన్ అవ్వడంపై సూచనలు చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌నుండి 12 తేదీన జరగబోయే పోలింగు సామాగ్రి పంపిణీ, 13వ తేదీపోలింగ్‌పక్రియను మానిటరింగు చేసి విజయవంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, డిప్యూటీ తహసీల్దారు యం.సన్యాసి రావు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎలక్టన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎంసిసి కన్వీనర్ ఉషారాణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్వో జె.సీతారామారావు సూచనలతో పెద్దాపురం మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను మండల ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి శనివారం పరిశీలించారు.

దీనిలో భాగంగా ఆర్.బి.కొత్తూరు, ఆర్.బి.పట్నం గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తూ పోలింగ్ బూత్‌లో విద్యుత్, మంచినీటి, వికలాంగులు ఓటేసేందుకు ర్యాంపులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. వికలాంగులకు ఓట్లు వేసేందుకు వీలుగా ప్రతీ పోలింగ్ బూత్ వద్ద వీల్‌చైర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంసిసి కన్వీనర్ తెలిపారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీలు జ్యోతుల పద్మరాజు, ఫణికుమార్, సిబ్బంది లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

రండి ధైర్యంగా ఓటు వెయ్యండి - అంబేద్కర్ ఆలోచన వేదిక పిలుపు

తణుకు,మేజర్ న్యూస్: ఈ నెల 13 వ తేదీన సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో యువత ధైర్యంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనది ప్రజాస్వామ్య దేశం ఆర్టికల్ 326 ప్రకారం మనకు రాజ్యాంగం ఇచ్చే హక్కు ఓటు. ఆడ,మగ లింగ బేధం లేకుండా 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి భారతీయుడు ఓటు హక్కు వినయోగ దారుడే. హక్కు మాత్రమే కాదు బాధ్యత అన్నారు. ఎందుకంటే మన దేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారం మీ ఓటుకు ఉంది. ఒక్క రోజు ఇచ్చే డబ్బు కోసం, మద్యం కోసం, తయాళలు కోసం మీ ఓటును అవినీతి పరులకు, నేరస్తులకు వేసి మీ ఓటును నిర్వీర్యము చేయవద్దు. మీ పిల్లల భవిష్యత్తును నాశనం చెయ్య వద్దు అని భరత్ కుమార్ అన్నారు.

ప్రశాంతగా ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

- రిటర్నింగ్ అధికారులతో

జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని, ఆ దిశగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి శనివారంరాత్రి రిటర్నింగ్‌అధికారులు,తదితరులతో జూమ్‌కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. మే 13న జిల్లాలో జరిగే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించి పోటీ చేసే అభ్యర్థి నుంచి లిఖిత పూర్వక లేఖను ఆయా పీవోలు తీసుకోవాల్సి ఉంటుందని ఈ మేరకు ఆర్వోలు జాగ్రత్త వహించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ రెండు రోజులూ చాలా కీలకమని అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి అల్పాహార,భోజన సదుపాయాలు ఎటువంటి లోపం లేకుండా,సమయానికి అందేలా చూడాలన్నారు.

13న జరిగే ఎన్నికలపై పోలీస్ అధికారులకు అవగాహన

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఏలూరు జంగారెడ్డిగూడెం పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న డిఎస్పీలు సిఐలు ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అధికారులకు దిశ దశ అవగాహనను కల్పించిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాగల 48 గంటలలో తీసుకోవలసిన చర్యలను గురించి దిశా దశను అధికారులకు నిర్దేశించారు.13న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లావ్యాప్తంగా144సెక్షన్ అమలులో ఉంటుందని, మద్యం విక్రయాలపై పటిష్టంగా ఉంచాలని తెలిపారు. సాధారణ ఎన్నికలు-2024 ప్రీ-పోల్, పోల్ రోజు హింసకు అత్యంత సాధారణ కారణాలు గురించి కమ్యూనికేషన్ చేసిన జిల్లా ఎస్పి. ప్రత్యేక స్థానాల్లోని ఓటర్లను ఇబ్బంది పెట్టేవారి ద్వారా బెదిరించి, ఓట్లు వేయడానికి రావద్దని బెదిరించే అవకాశాలు ఉన్నాయి..పోలింగ్ ఏజెంట్లు కిడ్నాప్ చేయబడవచ్చు/పోలింగ్ స్టేషన్‌లలోకి అనుమతించబడకపోవచ్చు/పోలింగ్ స్టేషన్‌ల నుండి బయటకు వెళ్లమని బలవంతం చేయవచ్చు/పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ ఏజెంట్ల మధ్య వాగ్వాదం ఉండవచ్చు..అన్ని సున్నితమైన మరియు క్లిష్టమైన స్థానాల్లో వెబ్‌కాస్టింగ్‌ని నిర్ధారించుకోండి.శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రచార కార్యకలాపాలను నిరోధించడానికి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించడానికి పోలింగ్ స్టేషన్‌లకు ఇరువైపులా 100 మీటర్ల లైన్‌లలో కఠినమైన ఆంక్షలు ఉండేలా చూసుకోవాలి..ఓట్లు వేసిన తర్వాత పోలింగ్ స్టేషన్ల చుట్టూ జనాలను చెదరగొట్టడం.పోటీలో ఉన్న అభ్యర్థులు తమ గన్‌మెన్లు, అనుచరులతో కలిసి పోలింగ్ స్టేషన్‌లోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు..ఏదైనా నిర్దిష్ట బూత్‌లో ఇద్దరు పోటీ చేసే అభ్యర్థులు ఆకస్మికంగా అనుమతించబడరని నిర్ధారించడానికి.. నాన్-రెసిడెంట్స్ పోలింగ్ స్టేషన్ ప్రాంతం నుండి ముందు రోజు రాత్రి బయటకు వెళ్లేలా చూసుకోవాలి.రౌడీ షీటర్లు మరియు ట్రబుల్ మోంగర్లు ఓటు వేసిన తర్వాత పోలీస్ స్టేషన్లలో ఉంచబడవచ్చు. రాజకీయ పార్టీల కంచుకోటలలో ఒకదానిలోని పోలింగ్ స్టేషన్ స్థానాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టవచ్చుహింస రహిత ఎన్నికలను నిర్ధారించడానికి వారి ముందస్తు చర్యలలోపై అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని యూనిట్ అధికారులందరూ పాటించాలని ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జిస్వరూపరాణి,ఏలూరు జంగారెడ్డిగూడెం పోలవరం నూజివీడు డిఎస్పీలు ఇన్స్పెక్టర్లు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నిబంధల ప్రకారం అభ్యర్థుల ఖర్చులు

- నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా

భీమవరం,మేజర్ న్యూస్: కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నరసాపురం పార్లమెంటు నియోజవర్గనికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి శనివారం వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా క్షుణంగా పరిశీలన చేసి,పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రచారంలో చెసే ఖర్చులను షాడో బృందాలు,ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబందిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల సహాయకులు,పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నరసాపురం, మేజర్ న్యూస్ : శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించి జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలైన 'స్కిల్ దునియా, స్టార్‌టెక్‌టాలెంట్‌సర్వీస్'ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ జాబ్ మేళాలో శ్రీ సూర్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 'స్కిల్ దునియాకు 22 మంది, స్టార్టర్స్ కు 12 మంది, టాలెంట్ సర్వీస్ 'కు 13 మంది ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులందరిని శ్రీ సూర్య డిగ్రీ కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ అభినందించిమాట్లాడుతూ 'శ్రీ సూర్య కళాశాలలో డిగ్రీ ప్రారంభం నుండి అర్థమెటిక్,రీజనింగ్, కమ్యూనికేషన్స్ క్లాసెస్ రెగ్యులర్ గా జరగడం వలన విద్యార్థులు ఉద్యోగాలు సాధించే దిశగా కళాశాల నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులందరు జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని'అన్నారు.ఈ కార్యక్రమంలో 'స్కిల్ ఇండియా సీఈఓ వేణుగోపాల్ యన్‌యంసి కంపెనీల ప్రతినిధులు, అకడమిక్ అడ్వైజర్స్ బోయి రామచంద్రారెడ్డి , డాక్టర్ జానకి రామ్ , సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ ఫాజల్, డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్ , కళాశాల ప్రిన్సిపల్ పి.పుల్లారావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ.కేశవ్, కంప్యూటర్ ఫ్యాకల్టీకె.సత్యకుమారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పండుగలో భాగస్వామ్యం ఆనందంగా ఉంది



ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య పండుగలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఎన్నికల సాధారణపరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్ చెప్పారు. స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఓటరు సెల్ఫీ పాయింట్ లో డా.కృష్ణకాంత్ పాఠక్ సెల్ఫీదిగారు.ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని పేర్కొన్నారు.

13న కార్మికులకు ఓటు హక్కు వినియోగం కోసం వేతనంతో కూడిన సెలవు

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశములనుఅనుసరించిఏలూరు జిల్లాలోని దుకాణములు,సంస్థల యాజమాన్యానికి తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ,లోక్‌సభ ఎన్నికలు13వతేదీసోమవారంపోలింగ్ జరుగును .పోలింగ్ రోజున అంటే13నదుకాణములు,సంస్థలకు సెలవు ప్రకటించడమైనదని ఏలూరు ఉపకార్మిక కమీషనరు పి.శ్రీనివాస్ తెలిపారు. కావున జిల్లాలోని దుకాణములు,సంస్థల యజమానులు తప్పనిసరిగా ఈ క్రింది నిబంధనలను పాటించవ లసినదిగా కోరడమైనది.ఏదైనా వ్యాపారం, వాణిజ్యం, పారిశ్రామిక సంస్థ లేదా ఏదైనా ఇతర సంస్థలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి వ్యక్తి, శాసనసభ, లోక్ సభ ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులైన ప్రతి వ్యక్తికి, పోలింగ్ రోజున, సెలవు మంజూరు చేయవలెను. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోనిసెక్షన్ 135బి(1)ప్రకారం ,సెలవు దినం మంజూరు చేయబడినందున అటువంటి వ్యక్తి వేతనాలలో సదరు సెలవుకు ఎటువంటి తగ్గింపు చేయరాదు.

ఏదైనా యజమాని సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ (2) నిబంధనలను ఉల్లంఘిస్తే, అటువంటి యజమాని జరిమానాతో శిక్షార్హులు. 13సోమవారంన పోలింగ్ జరిగే నియోజక వర్గం వెలుపల పనిచేసే రోజు వారీ వేతనం, సాధారణ కార్మికులు ఓటు వినియోగించు కోవడానికి అర్హులు.

ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 1358(1)ప్రకారం పోలింగ్ రోజున అతని,ఆమె కార్యాలయం మూసివేయబడనప్పటికి పోలింగ్. రోజున సెలవు,వేతనాలకు అర్హులు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135బి(ఐవి)లోని నిబంధనల ప్రకారం,అతను పని చేస్తున్న ఉద్యోగానికిసంబంధించి ప్రమాదం లేదాగణనీయమైననష్టాన్ని కలిగించే పరిస్తితులలో ఓటర్లకు ఈ సెక్షన్ వర్తించదు. కనుక 13న ఆంధ్రప్రదేశ్ నందు లోక్ సభ,శాసన సభఎన్నికలుజరుగుతున్నందునదుకాణాల సంస్థల యజమానులు పైన తెలిపిన నిబంధనలు పాటించాలని కోరారు.

13వ తేదీ స్థానిక సెలవు ప్రకటింపు

ఏలూరు,మేజర్ న్యూస్: ఎన్నికల నేపద్యంలో ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలు అనుసారం,ఏలూరు జిల్లాలో ఎన్నికల 13వ తేదీ ఏలూరు పార్లమెంటరీ నియోజక వర్గములోగలఅన్నీ కార్యాలయాలకు లోకల్ హాలిడే ను(స్థానిక సెలవు)ను ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో జిల్లా ఖజానా,ఉప ఖజానా వారి కార్యాలయములు, అత్యవసర సేవల విభాగాలు మినహాయించబడతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.